


ఉద్యానవనం లాంటి అందమైన పార్కులో సాయంకాలం బావామరదళ్లు సావిత్రీ, ఆనంద్ లు కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు.

చీకట్లో నడుస్తున్న వాళ్ల పక్కన 'సడన్'గా పార్కులో వుండే ఎలక్ట్రిక్ దీపాలు వెలిగాయి!

"అరెరె! బాగా చీకటిపడ్డది. యింటికి పోదాం సావిత్రీ," అన్నాడు ఆనంద్ ఖంగారు పడుతూ.

"అది నే ననవలసిన డైలాగ్ ఆనంద్! నువ్వు మగవాడివి!"

"కావచ్చు! కాని సావిత్రీ...."

"మరి ఎందుకు భయం?" మధ్యలోనే కట్ చేసింది సావిత్రి.

"భయం నా గురించి కాదు!"

"మరి నా గురించా?"

"ముమ్మాటికీ నీ గురించే! చూడు ఆ లైటు నీ చెవ్వులకున్న రవ్వల కమ్మలమీద పడి ఎలా జిగేల్ మని మెరుస్తున్నాయో!"

"మంచి రవ్వలు! అలాగే మెరుస్తాయి. అలా మెరవాలనేగా వజ్రాల కమ్మలు ఆడవాళ్ళు వేసుకునేదీ...."

"అయ్యో నా మాటలు నీ కర్థంకావడం లేదు! సాయంకాలం పార్కుకొచ్చి నా కోసం కాసేపు ఒంటరిగా కూర్చుని ఎదురు చూస్తానన్నావు గదా యిందాక?"

"అవునూ! అన్నానూ!" అన్నది సావిత్రికి అర్థంగాక.

"ఆసమయంలో ఎవరిదృష్టి నీకమ్మలమీద పడలేదా?"

"ఏమో! పడివుండవచ్చు! యింతలో ఏం కొంప మునిగింది? అప్పుడు జనం చాలామంది పార్కులో తిరుగుతున్నారుగా!"

"అదే నే చెపుతున్నది. యిప్పుడు జనం అంతా వెళ్లిపోయారు గనక, ఏ రౌడీవెధవలన్నా నీ రవ్వలకమ్మలు చూస్తే డేంజర్. అసలే రోజులు బాగాలేవు. ఎక్కడ చూసినా దొంగతనాలూ, దోపిళ్లూ! కనీస మన పెళ్లి అయిందాకానైనా యింత ఖరీదుగల నగలు వేసుకోకు యిలా బయటికి వచ్చేప్పుడు."

"ఛాఛాఛా! ఏంటి బావా! మరీ యింత పిరికివాడి వనుకోలేదు" అంది సావిత్రి నిరుత్సాహంతో.

"అవును, నేను పిరికివాడినే! నే నెప్పుడూ హీరోని కాదల్చుకోలేదు. చూడూ! అమితాబ్ బచ్చన్ అవస్థ. నన్ను మామూలు మనిషిగా బ్రతకనివ్వు. నా కింకా యిద్దరు చెల్లెళ్లూ తమ్ముళ్లూ వున్నారు" అంటూ చేతులు జోడించాడు ఆనంద్ నవ్వుతూ.

## ఇది మీకోసం!

**తెలుగు నవలను కొత్తదారికి మళ్ళించి పాఠకలోకాన్ని ఎంటర్ టైన్‌తోపాటు ఎన్ లైటెన్ చేస్తున్న**

# యండమూరి వీరేంద్రనాథ్

ఆంధ్రజ్యోతి వారపత్రిక సీరియల్

# అభిలాష

## వెల.రు.20.00

**వారివే మరికొన్ని నవలలు**

| | | | |
|---|---|---|---|
| అభిలాష | 20.00 | ఆ ఒక్కటి అడక్కు | 10.00 |
| తులసీదళం | 20.00 | పర్ణశాల | 10.00 |
| తులసి | 20.00 | ఋషి | 10.00 |
| యుగాంతం | 10.00 | చెంగల్వపూదండ | 10.00 |
| రాధా-కుంతి | 10.00 | | |

నిశ్శబ్దం-నీకూనాకూమధ్య 10.00

**మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P. లో పంపగలము.**





సావిత్రి కూడా నవ్వుతూ, "సరేలే భయపడక. నాకా నువ్వు హీరో కావాలని లేదు కానీ ఎంతకాలం నగలు పెట్టుకోకుండా వుండగలం?"

"అదే పెద్ద సమస్యగా వుంది. రోజురోజుకీ రక్షణ లేకుండా పోతోంది. ప్రభుత్వం మాత్రం ఏం చేయగలదు? మనుషుల్లో మానవత్వం నశించిన తర్వాత మిగిలేది రాక్షసత్వమేగా. ఎక్కడ చూసినా రౌడీయిజం ఎక్కువైంది," అని ఆనంద్ అంటూండగానే ఎదురుగా యిద్దరు రౌడీల్లాంటి లావుపాటి నల్లటి వ్యక్తులు వచ్చి దారి కడ్డునిలబడ్డారు.

ఆనంద్ పైప్రాణాలు పైనేపోయాయి. భయంతో బిగుసుకుపోయాడు. గుడ్లప్పచెప్పి వాళ్ళిద్దర్నీ చూస్తున్న ఆనంద్ చెయ్యి గిల్లి సావిత్రి గొంతు సవరించుకుని కాస్త ముందుకెళ్ళి "ఎవరయ్యా మీరు" అన్నది ధైర్యంగా.

రౌడీ లిద్దరూ మాట్లాడకపోగా "హాహాహా" అంటూ బిగ్గరగా సినిమా విలన్స్‌లా నవ్వారు. సావిత్రికి ఒళ్ళు మండింది. "ఎందుకలా పిచ్చివాళ్ళలా నవ్వుతారు? దారి కడ్డు నిలబడ్డారేం! తప్పుకోండి" అని గదమాయించింది.

సావిత్రి సాహసం ఆనంద్‌కి కాస్త ధైర్యం తెప్పించింది. సావిత్రి చెయ్యి పట్టుకుని వెనక్కి లాగి "రవ్వల కమ్మలు జాగ్రత్త" అంటూ రహస్యంగా సావిత్రి చెవిలో చెప్పి, కాస్త ముందుకు వెళ్ళి, "ఎవరయ్యా మీరు? ఆ! ఏమిటి సినిమాల్లో రౌడీల్లా మీ వేషాలూ మీరూ" అన్నాడు ఆనంద్, ఒకవైపు గొంతు ఎండిపోతున్నా.

ఆ యిద్దరు రౌడీలు మళ్ళీ బిగ్గరగా 'హహహహ' అంటూ వికటంగా నవ్వారు. సావిత్రి ఒళ్ళుతెలీని కోపంతో, "ఎందుకలా నవ్వుతారు పిచ్చివెధవల్లాగా" అంటూ ముందుకొచ్చింది. ఆనంద్ ఖంగారుపడుతూ "హయ్యో సావిత్రీ! రవ్వలదుద్దులూ" అంటూ పళ్ళ కొరికాడు రౌడీలకు వినబడకుండా.

"వెధవ రవ్వలదుద్దులు కావాలంటే వాళ్ళ మొఖాన పారేస్తాను తీసుకోమనండి," అన్నది సావిత్రి కోపంతో. ఆనంద్ రౌడీలు చూడకుండా నెత్తి బాదుకున్నాడు.

ఆ యిద్దరు రౌడీలు ముందుకు వచ్చి, "అమ్మాయీ! మేము నీ రవ్వల దుద్దులకోసం రాలేదు" అన్నారు.

"మరి ఎందుకు వచ్చారు?" నిలదీసింది సావిత్రి వాళ్ళని.

"నీ ప్రియుడికోసం! యీ ఆనంద్‌కోసం."

"ఆ! నా కోసమా! నా దగ్గరేముంది?" అంటూ గాభరా పడిపోతూ రెండడుగులు వెనక్కి వేసి సావిత్రి చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు, భయంతో గజగజ వణుకుతూ.

"ఆయనతో మీకేం పని" అన్నది సావిత్రి ధైర్యంగా ముందుకు అడుగువేసి.

"మాకేం పనిలేదు, మా యజమాని పనిమీదే వచ్చాం."

"మీ యజమాని ఎవరు?"

"యమధర్మరాజు!"

"ఆ!" సావిత్రి ఆనంద్‌లు షాక్‌కొట్టినట్లు నోళ్లు తెరిచి ఒకళ్ళనొకళ్ళు చూసుకొని ఎదురుగా వున్న యిద్దరు తుమ్మమొద్దులాంటి రౌడీల్ని చూశారు తేరిపార! వాళ్లు నిజంగానే సినిమాల్లో యమదూతల్లాగానే విచిత్రంగా కనిపించారు. ఎర్రటి కండ్లూ, తెల్లటి నోరూ, తలమీద కొమ్ములూ. సడన్‌గా సావిత్రికీ, ఆనంద్‌కీ భయం కలిగింది, వాళ్ళిద్దరూ యమదూతలని తెలియగానే.... చుట్టూ కలయచూశారు. ఒక్క మనిషీ కనిపించలేదు. అరుద్దామంటే గొంతు పెగల్లేదు. మెల్లిగా వెనక్కి ఒక్కో అడుగూ వేసుకుంటూ పారిపోవటానికి ప్రయత్నిస్తున్న వాళ్ళిద్దర్నీ చూసి యమదూతలు, "చూడండీ! మాకు ఆలశ్యమైపోతోంది! అబ్బాయీ నీ పేరు ఆనంద్ గదూ!" అని అడిగారు. అవును అన్నట్లు తలూపాడు, భయంతో బిగుసుకుపోయిన ఆనంద్ సావిత్రి వెనక నిలబడి,

"నువ్వు నంబరు యిరవై యింట్లో కాకులవీధిలో గద్దలపేటలో వుంటున్నావు గదూ?"

అవునన్నట్టు తలూపాడు, అడ్రసు అంత ఖచ్చితంగా చెప్పారే యిక తనని వదిలిపెట్టరనే భీతితో గుడ్లు తేలేస్తూ.

యమదూతలు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. 'వాడేవీడు' అన్నట్లు.

"సరే, యిక ఆలస్యం చేయక పద! యిప్పటికే చాలా ఆలశ్యమైంది. మా యమధర్మరాజు కోప్పడతాడు" అన్నారు దూతలు సంచిలోంచి పాశం తీస్తూ.

ఆనంద్, "సావిత్రీ" అంటూ ఒక్క గావుకేక పెట్టి, దూతల్తో "నేను రాను! నాకూ సావిత్రికీ పెళ్ళి సెటిలైంది. మమ్మల్ని వేరుచేయడం మీకు న్యాయం కాదు"— ఒళ్ళు తెలీకుండా అరిచాడు ఆనంద్.

"అవునూ! అసలు బ్రతికున్న ఆయన్ని మీ రెలా తీసుకెళ్తారు యమలోకానికి?" సావిత్రి అడిగింది.

యమదూతలు వికటంగా నవ్వి "అదుగో వెనక్కి చూడు! నీ ఆనంద్ యీ లోకంలో లేడు. మైకంలో పట్టుకోబోతున్నాడు ఆ ఎలక్ట్రిక్ పోల్. అందులో కరెంట్ 'లీక్' అవుతోంది" అని వాళ్ళంటుండగానే ఆనంద్ ఎలక్ట్రిక్ పోల్ పట్టుకుని "అమ్మో" అంటూ కిందపడ్డాడు.

"ఆనంద్" అంటూ సావిత్రి ఏడుస్తూ పడిపోయిన ఆనంద్ దగ్గరకు పరుగెత్తింది.


# ఇది మీకోసం!

## మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లను పారద్రోలే డా॥ సమరం రచన

వేసవి, వర్షాకాలాల్లో వచ్చే జబ్బులు, రకరకాల విరోచనాలు, వాటి లక్షణాలు.

పిల్లలు నోట్లో వేలువేసుకొనే అలవాటు, ఉచ్చారణ దోషం, గజ్జి, తామర లాంటి చర్మ వ్యాధులు, పోలియో, మెదడువాపు, కళ్ళకలక, మెల్లకన్ను, కంటిలో శుక్లాలను పోగొట్టటం.

అలసిపోటం, నిద్రమత్తు, నిద్రపట్టక పోవటం, శక్తి కోల్పోవటం, కీళ్ళ నొప్పులు, మస్క్యులర్ పెయిన్స్, పక్షవాతం, బ్లడ్ కాన్సర్, హుషారు లేకుండా చేసే మిక్సిడిమా వ్యాధులు - వాటివివరం.

మూత్ర కోశాల్లో రాళ్ళు, మొలలు ముదిరి రక్తం పోవటం, పొట్టలోపాములు పడటం, మలబద్ధకం, కడుపులో నొప్పి, గ్యాస్‌చేరడం, ఉబ్బరం, త్రేపులు రావడం, ప్రయాణాల్లో వాంతులు, ఎలుక కరిస్తే వచ్చే జ్వరం, దోమలు కుట్టితే వచ్చే జబ్బులు- వాటినివారణ.

ప్రమాదంలో ఎముక విరిగిందో, బెణికిందో తెలుసుకొనే విధం.

నోటిపూత, నోట్లో పుళ్ళు, గొంతుమింగుడు పడకపోవటం, అరికాళ్ళల్లో ఆనలు, ఉలిపిరికాయలు, చర్మంమీద వచ్చే పొలుసులు, ముఖం మీద వచ్చే మచ్చలు, జిడ్డుపట్టడం, హఠాత్తుగా స్పృహకోల్పోవటం-పై సలహాలు.

లివరు, మెదడు, ఊపిరితిత్తులనుచెడగొట్టే వ్యాధులనివారణ. లావుగావున్నా, బరువుతగ్గినా, రక్తపోటు వచ్చినా, ఉక్కుమనిషి డొక్కుగా అయినా - తీసుకోవలసిన జాగ్రత్తలు. కలరా, ఆటలమ్మ, నవీన వైద్య పద్ధతులు.

ఆంధ్ర ప్రాంతంలోవచ్చే బోదకాలు, రాయలసీమలో వచ్చే నారుకురుపు, తెలంగాణాలో వచ్చే చర్మం విచిపోయి పెచ్చులుకట్టి విరోచనాలయ్యే వ్యాధులకు గల కారణాలు.

సొంతవైద్యం - మంచీ చెడులు. ప్రథమ చికిత్స - ప్రాథమిక సూత్రాలు.

ఇలాంటి ఎన్నెన్నో సమస్యలకు మీ డా॥సమరం గారి సలహాలు

## హెల్త్-సైన్స్

వెల 15 రూ॥లు

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P. తో పంపగలము.

## నవభారత్ బుక్‌హౌస్

ఏలూరురోడ్, విజయవాడ.2

"ఆగు! తాకితే నువ్వూ చస్తావు! అది కరెంట్" అన్నారు యమదూతలు.

"చస్తేచస్తాను! నన్నూ నా ఆనంద్‌తో తీసుకెళ్ళండి."

"వీల్లేదు. మేం తెచ్చింది ఒక్క పాశం తాడే! మమల్ని తీసుకురమ్మని పంపింది ఒక్క ఆనంద్ అనే ప్రాణినే!.... నిన్ను తీసుకెళ్ళం."

"అయ్యో, పెళ్ళికాబోయే మా యిద్దర్నీ వేరుచేస్తే మీకేం ఒరుగుతుంది. వీల్లేదు. నా ఆనంద్‌ని వదిలి నేను ఒక్క క్షణం ఉండలేను." అంటూ సావిత్రి ఆవేశంలో ఆనంద్ దగ్గరకు పోబోయింది. చటుక్కున ఒక యమ దూత వచ్చి సావిత్రికి అడ్డునిలబడి, "నువ్వతని దగ్గరకి పోవడానికి వీల్లేదు" అన్నాడు.

"ఏం? ఎందుకు పోగూడదూ? నేను చావడానికి సిద్ధంగా వున్నానుగా!"

"మేము సిద్ధంగా లేం" అన్నారు యమదూతలు.

"ఏం! నన్నూ నా ఆనంద్‌తో తీసుకెళ్ళండి" అన్నది సావిత్రి ఏడుస్తూ.

"వీల్లేదు. నేను ముందే చెప్పాడుగా! మేం తెచ్చింది ఒక్క పాశమే, మేం వచ్చింది ఒక్కడి కోసమే."

యింతలోనే రెండో యమదూత పాశం ఆనంద్ మెడలో వేసి లాగబోయాడు. పుటుక్కుని తెగిపోయింది పాశం.

అంత దుఃఖంలోనూ సావిత్రికి నవ్వొచ్చి హహహ అంటూ యమదూతల్ని వెక్కిరిస్తూ కోపంతో వికటంగా నవ్వింది.

"ఛీ ఛీ– పాశం మరీ పాతదైపోయింది. అందులోనూ యీ మధ్య లావాటివాళ్ళను లాక్కెళ్ళడంతో బాగా దెబ్బ తిన్నది."

"పాశం తెగిపోయిందని మీ యమధర్మరాజుతో చెప్పి ఏడవండి. నా ఆనంద్‌ని బ్రతికించి వెళ్ళండ్రా దూతలూ! మా పెళ్ళి ఆపితే మీకేం వస్తుందిరా" అంటూ సావిత్రి బ్రతిమాలుతున్నా యమదూతలు ఆమె మాటలు చెవినవేసు కోకుండా, పాత పాశం ఓమూల పారేసి అమాంతంగా ఆనంద్‌ని చేతుల్తో ఎత్తుకున్నారు.

"ఓరి దుర్మార్గుల్లారా! ఆనంద్‌ని తాకితే షాక్‌కొడు తుందంటిరే! మరి మీకు షాక్‌కొట్టి చావలేదేం" అంటూ సావిత్రి వాళ్ళ కడ్డునిలిచి అడిగింది.... అలనాటి సావిత్రిలా.

"చంపడం, చచ్చినవాళ్ళని తీసుకెళ్ళడం తప్ప మే మింతవరకూ చచ్చి ఎరగం. తప్పుకో తల్లీ!" అంటూ సావిత్రి ఆనంద్‌కోసం ఎంత బ్రతిమాలినా గోడుగోడున ఏడ్చినా వినకుండా దగ్గర్లోవున్న 'జీప్' కారులాంటి వాహ నంలో ఆనంద్‌ని వేసుకుని చూస్తుండగానే అదృశ్య మయ్యారు దూతలు.

యమధర్మరాజు సింహాసనంలో ఆసీనుడై వుండగా, యమలోకానికి ఆనంద్‌ని తీసుకెళ్ళిన దూతలు చిత్రగుప్తుడి ముందుకెళ్ళి, "అయ్యా! తీసుకొచ్చాం ఆనంద్‌ని" అన్నారు, చేతులుకట్టుకుని నిలబడి వినయంగా.

ఆనంద్ నిద్రలేచినట్లు కళ్ళు నులుముకుంటూ, "ఏంటీ! నేనెక్కడున్నానూ" అన్నాడు చుట్టూ కలయజూస్తూ.

"యమలోకంలో" అన్నాడు చిత్రగుప్తుడు అల్లు రామలింగయ్య స్టయిల్లో నవ్వుతూ, మీసం దువ్వుతూ.

"ఆ! అయితే నా సావిత్రి ఎక్కడుంది?"

"భూలోకంలో. నీకోసం ఏడుస్తోంది."

"అయ్యో సావిత్రీ! నీ కెంత ద్రోహం జరిగిందీ!" ఆనంద్‌కి కోపం వచ్చింది. చిత్రగుప్తుడి ముందుకెళ్ళి "ఏమయ్యా! నీకేమైనా బుద్ధుందా? పెళ్ళి కాబోయే జంటని అన్యాయంగా యిలా విడదీయొచ్చా." అన్నాడు ఆనంద్, ఒచ్చే ఏడుపు ఆపుకుంటూ ఆవేశంతో.

"అది వాళ్ళకు మామూలేలే!" అంటూ సిగరెట్ తాగుతూ ప్రవేశించాడు చక్రపాణిగారు.

చిత్రగుప్తుడు గతుక్కుమన్నాడు చక్రపాణిగార్ని చూడగానే.


'ఊ వచ్చాడూ అందర్నీ తిట్టడానికి,' అని లోలో పలే ననుకున్నాడు యమధర్మరాజు.... పైకి నవ్వుతూ చక్రపాణిగార్ని కూచోమని ఆసనం చూపిస్తూ...."అయ్యా! దయచేయండి. ఏమిటీ అనుకోకుండా ఈ వేళప్పుడు యిలా దయచేశారూ?" అన్నాడు చిత్రగుప్తుడు.

"ఆ! ఒక చోటుంటే నాకేం తోస్తుంది! మా స్టూడి యోలో అయితే ఏ ఫ్లోర్లో షూటింగ్ జరుగుతుంటే అక్క డికి పోయి కాసేపు కబుర్లు చెప్పుకొని పోయేవాణ్ణి."

"చిత్తం, చిత్తం. అందుకే తమరు అన్ని లోకాలూ తిరుగుతుంటారు నారదులవారిలా."

"అవ్సరే! యింతకీ యీ అబ్బాయి ఎవరో పాపం! అన్యాయంగా తీసుకొచ్చారని ఏడుస్తున్నాడే!"

"అవును సార్! నా పేరు ఆనంద్. నా మరదలు సావిత్రికీ నాకూ పెళ్ళికాబోతోంది యీ నెలలో; నేనూ, నా మరదలూ సాయంకాలం సరదాగా పార్క్‌లో తిరుగు తోంటే సడన్‌గా యీ యిద్దరు దూతలూ వచ్చి మా యిద్దర్నీ విడదీసి నన్ను మాత్రం బలవంతంగా లాక్కొచ్చారు సార్!" ఆనంద్ ఏడుస్తూ చెప్పాడు.



"పార్కులోనుండి లాక్కొచ్చానంటావేం! నువ్వు మీ వూర్లో గద్దలపేటలో కాకులవీధిలో యిరవయ్యో నంబరు యింట్లో వుండే ఆనంద్ వేగా?"

"అవును." అన్నాడు క్షీణస్వరంతో.

"అది సరే! అది పాత నంబరా? కొత్త నంబరా? అది సరిగా చూశారాంట? యీ మధ్య యిళ్ళ నెంబర్లన్నీ మార్చేసారని విన్నాలే!" అన్నాడు చక్కన్న సిగరెట్ విదిలిస్తూ.

ఆనంద్ ప్రాణం లేచొచ్చింది.

"ఆ! రక్షించారు సార్! మా యింటి నంబరు అసలు అరవై య్యండీ! యీ మధ్యే అన్ని యిళ్ళనెంబర్లూ మారుస్తూ మా యింటినెంబరు అరవైని యిరవై చేశారు!" అని ఆనంద్ చెప్తూంటే....

"అద్గదీ! నాకు తెలుసు యీళ్ళలాంటి బుద్ధితక్కువ పనేదో చేస్తారని... సమయానికొచ్చాను- లేకపోతే నిజంగానే చచ్చేవాడివి. అసలే చిత్రగుప్తుడి చిట్టా వుందే అది పాత టెలిఫోను బుక్కులాంటిది. అన్నీ రాంగ్‌నంబర్లే! రిటైర్ కావల్సినోణ్ణి వుంచితే యిదే పీకులాట. యీడి చిట్టాలో వున్నోళ్ళు చావరు! చచ్చేవాళ్ళు వీడి చిట్టాలో కనబడరు." అన్నారు చక్రపాణిగారు.

"అబ్బా! అబ్బా! వీళ్ళకి మహా గొప్ప వాతలు పెడు తున్నారండీ బాబూ! మీ ధైర్యానికి నా జోహార్లు!" అన్నాడు సంతోషం పట్టలేక ఆనంద్ చక్రపాణిగార్ని మెచ్చుకుంటూ.

యమధర్మరాజు అవమానంతోనూ, కోపంతోనూ వణికిపోయాడు- చిత్రగుప్తుడు కొత్తగా కట్టుకున్న పళ్ళు లోపలే కొరుకుతూ-

"అయ్యా చక్రపాణిగారూ! మీరు మా యమలోకాన్నీ మమ్మల్నీ చాలా అవమానపరుస్తున్నారు."

"అవమానం ఏంటండి బోడి! అసలు నువు చెప్పిన యింటి నంబరు పాతదా కొత్తదా అని తెలీకుండా ఆ కుర్రాణ్ణి తీసుకురమ్మని ఎందుకు పంపావు మాతల్ని? అది చెప్పు ముందు." నిలదీశారు చక్రపాణిగారు చిత్రగుప్తుణ్ణి.

పాయింటే! యమధర్మరాజు తలవంచుకున్నాడు అవమానంతో- చిత్రగుప్తుడు నీళ్ళు నములుతూ!

"అయ్యా! నా చిట్టాలో కొత్త నంబర్లు ఎలా వుంటా యండీ! యిది ఏనాటి చిట్టా!"

"అదే నే ననేది. నువ్వు ఏనాటోడివి. ఎందుకు నీకీ చేతకాని పని! నువ్వు తప్పుకొని తెలివైన కుర్రోళ్ళకియ్యి యీ లెక్కలపని. C.A. చదివినోళ్ళు ఎంతమంది రాలేదు యిక్కడికి. ఆళ్ళచేత రాయించు."

"బాగా చెప్పారు. అట్లా గడ్డి పెట్టండి బాబూ!" అంటూ చంకలెగరేశాడు సంతోషంగా ఆనంద్.

చిత్రగుప్తుడి రక్తం ఉడికిపోయింది. "ఓయ్! ఆనంద్. నన్ను దూషించిన నిన్ను సలసల కాగే నూనెలో తోయిస్తాను జాగ్రత్త!" అంటూ అరిచాడు చిత్రగుప్తుడు ఆవేశం పట్టలేక.

"అసలింకా వాడి యింటి నెంబరే తేల్లేదు. నువ్వు కాగే నూనెలో ఎట్టా తోస్తావంట. నువు రాసిన ఆనంద్ ఈడు గాకపోతే నిన్ను తోయించాల కాగే నూన్లో. అంతేగాదు

# ఇది మీకోసం!

## మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లను పారద్రోలే డా॥ సమరం రచన........

పప్పు తింటే చీము పడుతుందా? మధుమేహానికి గోధుమ అన్నమేమందా? పచ్చకామెర్లకు మజ్జిగ అన్నం మాత్రమే సరిపోతుందా? పథ్యం తీసుకున్నవాడు నిద్రపోకూడదా? రక్తపోటు ఉంటే ఉప్పువాడకూడదా? చర్మవ్యాధులకు పథ్యాలు అవసరమా? కాలిన శరీరంమీద చన్నీళ్ళు చల్లవచ్చా? బల్లి చచ్చిపడిన ఆహారం విషతుల్యమా? వంకాయ తింటే వాతంచేస్తుందా? కోడిగుడ్డు-పొట్లకాయకూర విషతుల్యమా? నిమ్మరసం, ఐస్ ఫ్రూట్ జలుబు చేస్తాయా? పొంగువస్తే మందులువాడకూడదా? చంటి పిల్లలకు ఆముదం పట్టించవచ్చా? చెవిపోటు పుట్టలో పాలుపోస్తే పోతుందా? కుక్కకాటుకు చెప్పుదెబ్బ మందా? పాముకాటునుంచి మంత్రాలురక్షిస్తాయా? దెయ్యం పట్టటం-దేవుళ్ళు ఆవహించటం నిజమేనా? అమావాస్యకూ, పౌర్ణమికి పిచ్చిముదురుతుందా? దెబ్బలకు దెయ్యంజడుస్తుందా? చేతబడి నిజంగా చేయవచ్చా? అంగవైకల్యానికి గ్రహణాలు కారణమా? తుమ్ములు అవర్థాన్ని కలిగిస్తాయా? వింత శిశు జననాలు కలియుగ మహత్యాలా? రొమ్ము కుదుదు, గవదబిళ్ళలు మంత్రాలకు లొంగుతాయా? వేసవిలో ఎండవేళ స్నానంచేస్తే వడదెబ్బ తగులుతుందా? వంట చేసేవారికి గుండెజబ్బు వస్తుందా? చంటి బిడ్డ జబ్బుకు చురకల వైద్యమా? మెడలో తాళ్ళువేస్తే కోరింతదగ్గు తగ్గుతుందా? క్షయ వ్యాధికి గుర్తు దగ్గు రావటమేనా? ఎక్కువ రక్తం వుంటేనే రక్తపోటు వస్తుందా?

ప్రతిఒకరికీ ఉపయోగపడే ఇలాంటి ఆరోగ్యసమస్యలను వివరించిచెప్పిన తెలుగులో వెలువడిన ఏకైక పుస్తకం

## సైన్స్-సెన్స్

వెల 15 రూ॥లు

మీ దగ్గరి బుక్ స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P.లో పంపగలము.

**నవభారత్ బుక్ హౌస్**
ఏలూరురోడ్. విజయవాడ.2


నే వెళ్ళి ఆ శివుడితో చెప్తాను మీరు చేసే యీ తప్పుడు బాగోతం అంతా!"

అది విన్న యమధర్మరాజు గుండె గతుక్కుమన్నది. ఆయన కోపంతో గర్జిస్తూ "చిత్రగుప్తా! ఏమిటీ తారుమారు? యీ విషయం మిగతా వాళ్ళందరికీ తెలిస్తే ఎంత అప్రతిష్ట!"

"యిప్పుడు తెలీకపోతే గద! యీడీ తప్పుడు లెక్కలు అందరికీ తెలుసు.... అంతెందుకూ, మొన్న హిందీ సినిమా హీరో అమితాబ్‌బచ్చన్ని అన్యాయంగా చంపబోయాడే! పాపం దేశం అంతా దేవుణ్ణి ప్రార్థించి అతన్ని బ్రతికించారు. యిదుగో యిలాంటి తప్పుడు లెక్కలెన్నో రాసి తర్వాత దిద్దుకొనుంటాడు."

అది విన్న యమధర్మరాజుకు నిజంగానే చిత్రగుప్తుడి మీద కోపం వచ్చింది.

"చిత్రగుప్తా! ఏమిటిది? నువు చిట్టా సరిగ్గా చూస్తున్నావా? చూపు సరిగ్గా వుందా?"

"కళ్ళద్దాలు మారిస్తే గద! నే పుట్టినప్పుడు ఏమైనా వుంటాడా అద్దాలు—" గొణిగాడు చక్కన్న.

"తక్షణం నీవు నీ చిట్టా మరోసారి చూసి యీ ఆనంద్ నీవు వ్రాసిన ఆనందేనా సరిగ్గా చెప్పు!" అని నిలదీశాడు యమధర్మరాజు కోపంతో.

"చిత్తం, యిప్పుడే చెప్తాను." అంటూ గజగజలాడిపోతున్న చిత్రగుప్తుడు కనిపించని కళ్ళద్దాలతో చేతిలో వున్న చిట్టాని గుచ్చిగుచ్చి చూశాడు— "యితని వీధిలో యిరవై యింటి నెంబరులో ఆనంద్ అనే ప్రాణి యాక్సిడెంట్‌లో మరణించి రావాలి ప్రభూ!.. యిందులో యింతే వుంది."

"అది పాత నంబరా? కొత్త నంబరా?" అన్నాడు చక్రపాణిగారు.

"ఆ విషయం యిందులో వుండదు చక్రపాణిగారూ" అన్నాడు చిత్రగుప్తుడు కోపాన్ని మింగుతూ.

"అయితే ఎందుకా చిట్టా, కిందపడు పంచాంగంలాగా! తీసి చిబ్బిలో పారెయ్!"

మరో సిగరెట్ వెలిగించాడు చక్కన్న.

"మరిప్పుడు ఏం చెయ్యడం చక్రపాణిగారూ?" అంటూ యమధర్మరాజు ఆందోళనపడుతూ అడిగాడు.

"చేసేదేముందిలే! ఆ అబ్బాయిని వెంటనే వాళ్ళింటికి పంపించేసి పాత యిరవై నంబరు యింటికి యిప్పుడు కొత్త నంబరేమిచ్చారో కనుక్కోమను మీ మాతల్ని. ఆనంద్ అనే యింకో మనిషి ఆ నంబరింట్లో వుంటే అడు యాక్సిడెంటులో చచ్చేట్టయితే పాతచిట్టా లెక్క బయటపడ్తది." అన్నాడు చక్కన్న, పటికెన వేలుతో సిగరెట్ విదిలిస్తూ.

"వింటున్నావా చిత్రగుప్తా!" అన్నాడు యమధర్మరాజు కోపంతో.

"చిత్తం చిత్తం. విన్నాను ప్రభూ! అలాగే చేద్దాం" అంటూ దూతల్ని పిలిచి, "ఆనంద్‌ని తక్షణం భూలోకంలో అతని యింటిలో వదిలి, పాత యిరవయ్యో నంబరు యింటికి కొత్త నెంబరు ఏదో కనుక్కొని ఆ యింట్లో ఆనంద్ అనే ప్రాణి వున్నాడా తెలుసుకుని యీసారైనా నా పరువు కాపాడండి." అంటూ అవమానంతో కుంగిపోయిన చిత్రగుప్తుడు విసుక్కుంటూ చెప్పాడు దూతల్తో.

"చిత్తం ప్రభూ! యిప్పుడే వెళ్తున్నాం.... రావయ్యా ఆనంద్."

"అయ్యా చక్రపాణిగారూ, మీ వల్లనే నే నీరోజు బ్రతికి బయటపడుతున్నాను- మీ ఋణం ఎలా తీర్చుకోను?" అన్నాడు ఆనంద్.

"అదేం ఒద్దు. తొందరగా ఎళ్లి నీ మరదలు సావిత్రిని పెళ్లిచేసుకో. ఆలశ్యం అయితే యింకెవరికన్నా యిచ్చి చేస్తారు."

"అవునండీ అదీ నిజమే!" అంటూ ఆనంద్ ఖంగారుగా, "దూతలూ, నన్ను త్వరగా మా యింట్లో దింపెయ్యండి" అంటూ చిన్న పిల్లాడిలా రెండు చేతులూ ఎత్తి దూతల ముందు నిలబడ్డాడు.

"బాబోయ్ యితన్ని మే మింక మొయ్యలేం. పాశం తెగిపోయింది గనక మోసుకొచ్చాం! మా రెక్కలు విరిగిపోయాయి. కొత్త పాశం 'స్టోర్'లో నుంచి తీసి యిప్పించండి. అతని కాళ్లకు కట్టి లాక్కెళ్తాం".

"అమ్మో! చక్రపాణిగారూ! నా కాళ్ళుండవ్ యిళ్లు చేరేసరికి" అంటూ అరిచాడు ఆనంద్.

"మీరు చేసిన తప్పుకు ఆ కుర్రోడికి దండనా!" అన్నాడు చక్కన్న. చిత్రగుప్తుడికి చెక్కన్న మాటలకి చిర్రెత్తుకొచ్చింది.

"మరేం చేస్తామండీ? తెచ్చేటప్పుడు పాశం జీవి మెడకేసి లాక్కొస్తారు- పంపేటప్పుడు కాళ్లకు కట్టి లాక్కెళ్తే తప్పేంటీ? అసలిక్కణ్ణుంచి యింతవరకు వచ్చినవాళ్ళ నెవర్నీ తిరిగి పంపే ఆచారం లేదు. యిదే మొదటిసారి."

"రాంగ్ నంబరైనా సరే!" అని అడిగాడు చక్కన్న.

"ఆహా! ఎవడు పట్టించుకొంటాడండీ యివన్నీ. విట్టా ప్రకారం చట్టం నడవాల్సిందే. యిప్పుడు మీరు యిక్కడ వున్నారు గనక మీ కోసం యితన్ని పంపాల్సి వచ్చింది. నిజం చెప్పాలంటే," అన్నాడు తెగించి చిత్రగుప్తుడు.


# ఇవి మీకోసం!

మీ ప్రియతమ నవలా రచయిత్రి

# మాదిరెడ్డి సులోచన

మేటి నవలలు!

| | |
|---|---|
| అందగాడు | 16-00 |
| దేవీ చంద్రగుప్త | 16-00 |
| మీరైతే ఏం చేస్తారు? | 15-00 |
| సుప్రియ | 12-50 |
| సృష్టిలో తీయనిది | 15-00 |
| అపురూప | 15-00 |
| నెలవంక | 15-00 |
| కలహంస | 12-50 |
| ఋతుచక్రం | 12-50 |
| మరో ప్రేమకథ | 12-00 |
| సంధ్యారాగం | 12-00 |
| అపరంజి | 10-00 |
| స్నేహప్రియ | 10-00 |
| న్యాయం నిదురబోయింది | 10-00 |
| ఇది నా దేశం | 7-50 |
| వీడని నీడ | 7-50 |
| నిరీక్షణ | 7-50 |
| గడ్డితినే మనుషులు | 7-50 |
| సంసార నౌక | 7-50 |
| అక్కయ్య చెప్పిన కథలు | 7-50 |

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి. లేకపోతే అడ్వాన్సు పంపిన V.P.P.లో పంపగలము.

## నవభారత్ బుక్ హౌస్

ఏలూరు రోడ్, విజయవాడ-2

"ఎట్టా! యిక్కడ శానా ఫ్రాడ్ జరుగుతుందన్నమాట. అయితే యీ విషయం మీ పైవాడు శివుడికి రిపోర్టు యివ్వాల్సిందే" అన్నాడు చక్కన లేవబోతూ. అది విన్న యమధర్మరాజు గుండె గుభేల్‌మంది.

హైకమాండ్ శివుడికి విషయం తెలిస్తే మొదటికే ముప్పు. యముడికీ, చిత్రగుప్తుడికీ ముచ్చెమటలు పోశాయి. చక్రపాణిగార్ని మళ్ళీ కూర్చోబెడుతూ,

"అయ్యో! అంత మాటెందుకు చక్రపాణిగారూ! ఆనంద్‌ని సగౌరవంగా నా వాహనంలో పంపుతాను."

"అమ్మో దున్నపోతు మీదనా! నేను కూర్చోను. అది పొడుస్తుంది."

"దున్నపోతు కాదయ్యా! ఆయన విహరించే స్పెషల్ రథం ఒకటుందిలే. దాని మీద పంపుతాం– పద" అంటూ ఆనంద్‌ని నెట్టుకుంటూ బయటికి తీసుకెళ్లారు.

"భూలోకంలో ఒక్కోడికి మూడేసి కార్లున్నాయి. మీది యింత పెద్ద యమలోకం ఒక్క మంచి వాహనం గూడా లేదేం! పాతకాలంలో ఎడ్లబండిలాగా ఆ దున్నపోతూ మీరూ. అవునూ యీ స్పెషల్ వాహనం ఎక్కణ్ణుంచి ఒచ్చిందీ?"

"యింద్రుడు పంపాడు చక్రపాణిగారూ. రానురాను దున్నపోతుమీద కూర్చోలేకపోతున్నాను." అన్నాడు చక్రపాణిగారి పక్కనే వున్న మరో ఆసనంలో కూర్చుంటూ.

"అవున్లే. ముసల్తనం ఒచ్చిందిగా! యింకా ఎంతకాలం దానిమీద తిరుగుతావ్!"

"అందుకే యింద్రుడితో చెప్పాను యిక నా వల్ల కాదని! అప్పుడీ రథం, అదీ వాళ్ళకి పనికిరాక మూలబడేసింది పంపాడు!"

"పొగరు ఆ ఇంద్రుడికి!"

"అయ్యో రాస్తా కూస్తానా! మీకు తెలీందేముంది చక్రపాణిగారూ. దేనికైనా ధనం కావాలి. స్వర్గం స్వర్గం అంటూ దేవతలంతా ఆ ఇంద్రలోకం మీద ఆసక్తి చూపించి ధనం రాసులు అక్కడే కుమ్మరిస్తున్నారు. వారి వారి స్వర్గసుఖాలకు– యీ యమలోకం అంటే అందరికీ ఏవగింపే. మీ రొక్కరే ఎప్పుడైనా యిటొస్తుంటారు లేకపోతే ఒక్కపుడుగైనా యిటు రాదుగదా!"

"అంతేలే! వాళ్ళది మంచినీళ్ల చెరువూ, మీది మురికినీళ్ల చెరువూ! త్రాగే నీళ్ళకి ఖర్చు పెడతారుగాని మురికి నీళ్లకెవడు ఖర్చు పెడతాడ్లే!"

"కనీసం శుభ్రంకోసం ఖర్చుపెట్టాలి గదండీ యింతని కేటాయించి."

"ఆ మాటన్నావ్ బాగుందిలే. ఆ ఇంద్రుణ్ణీ యీ సారి దులుపుతానుండు. ఆ దెబ్బతో నీకేం కావాలో పంపుతాడు" అన్నాడు చక్కన్న.

యమధర్మరాజు చక్కన్నను కావలించుకోబోయాడు అమాంతంగా!

చక్కన్న జాగ్రత్తగా తప్పించుకుంటూ, "ఒద్దులే! నా కసలే బొమికలు నొప్పి" అంటూ మరొక సిగరెట్ వెలిగించాడు.

"అవునూ నువ్వు యింత మంచోడివి. ఆడా క్రూక్ చిత్రగుప్తుడు నీ కెట్టా మంత్రయ్యాడు! అణ్ణి రిటైర్ చేయించకపోతే నీ పేరు పోద్ది–" అన్నాడు చక్కన్న.

యమధర్మరాజు నిట్టూర్పు విడుస్తూ "ఏం చేస్తాం చక్కన్నగారూ. యీ పదవులు ముందే నిర్ణయించబడ్డాయి. అతన్ని తీసేయడానికి నే నెవర్ని! మీకు తెలీందేముంది."

"అవును ఆ మాటా నిజమేలే." అన్నాడు చక్కన్న యమధర్మరాజు మీద జాలి చూపిస్తూ....

"యింతకీ ఆ కుర్రోణ్ణి వాళ్ల కొంప చేర్పించుంటాడా మీ చిత్రగుప్తుడు! ఎక్కడా కనిపించలేదే" అన్నాడు చక్రపాణిగారు.

యీపాటికి చేరేవుంటాడు ఆ పనిమీదే వెళ్లాడు చిత్రగుప్తుడు.

## భూలోకం

"సావిత్రీ సావిత్రీ! నేను తిరిగి బ్రతికి వచ్చాను, చూడూ–" అంటూ విచారంగా వరండాలో అరుగుమీద పడుకున్న సావిత్రిని తట్టి లేపాడు ఆనంద్.

"ఆ! బావా! బ్రతికొచ్చావా! యిది కలా, నిజమా" అంటూ సావిత్రి సంతోషంతో ఆనంద్‌ని కావలించుకొన్నది. యీలోగా దూతలు ఆ యింటి తలుపుమీదున్న నంబర్ చూశారు. డోర్ నంబర్ యిరవై అని వుంది.

బయట గేటుదగ్గర కూడా చూశారు. యింటి నెంబర్ యిరవై అని వుంది. దూతలు తోకతొక్కిన తాచుల్లా మండిపడుతూ ఆనంద్ దగ్గరికొచ్చారు. "ఆనంద్! మమ్మల్నీ మా దొరనీ మోసం చేశావు. పాత యిరవయ్యో నంబరు యింట్లో వుంటూ లేదన్నావ్! ఎంత అబద్ధం, ఎంత మోసం!" అంటూ దూతలు గుడ్లెర్రజేసి ఆనంద్ మీదకి రావడంతో ఆనంద్ పైప్రాణాలు పైనేపోయాయి.

"ఏం జరిగింది దూతలూ! ఎందుకు నా మీద కోప్పడుతున్నారు?" అన్నాడు గాభరాతో ఆనంద్.

"యీ యింటి నెంబర్ మేం చూళ్లేదనుకున్నావా?"

"ఏం నంబరూ! అన్నట్లు సావిత్రీ, నేను నిన్ను చూసిన సంతోషంలో మర్చిపోయాను. యిది మన యిల్లు గాదే- ఎందు కిక్కడున్నావ్? యిక్కడికి ఎందుకొచ్చావ్?"

"అదికాదు బావా మనిల్లూ...." అంటూ సావిత్రి ఏదో చెప్పబోయింది.

"ఆహా! ఆహా! మీ రిద్దరూ కలిసి మంచి నాటకం ఆడుతున్నారే? హహహహహ" అంటూ యమదూతలు వికటంగా నవ్వి, "యిదుగో చూడండీ! మీరు మమ్మల్ని మోసం చెయ్యలేరు. యిది పాత యిరవై నంబరు యిల్లు, కొత్త నంబరు నలభై నాలుగ్గా మార్చారు. యిప్పుడే చూశాం యిక్కడ వుండే ఆనంద్‌వి నువ్వే! చక్రపాణిగార్ని అడ్డం వుంచుకొని తెలివిగా అబద్ధాలాడి తప్పించుకొచ్చావ్. యిక నిన్ను వదిలిపెట్టం. పద యమలోకానికి" అంటూ కొత్త పాశం ఆనంద్ మెళ్లో వేయబోయారు.

"అమ్మో- మళ్లీ యమలోకానికే! నే రాను. సావిత్రీ! యిదేం ఖర్మ యీ యింటి కెందుకొచ్చావ్?"

"నువ్వేం ఖంగారుపడకు బావా! వీళ్ల సంగతి నేను చూస్తాను. ఆ యిల్లు అప్పులవాళ్లు తీసేసుకున్నారు నువు పోయాక! నిన్ననే యీ యిల్లు ఖాళీ అయితే యిక్కడికి మారాం. యీ సన్నాసులకి సరైన బుద్ధి చెప్తానుండు" అంటూ పక్కనే వున్న కత్తిపీట తీసుకుని యమదూతల చేతులలో వున్న పాశాన్ని ముక్కలు ముక్కలుగా తెగ్గొట్టింది ఆవేశంలో సావిత్రి.

యమదూతలు హడలిపోయి వెనక్కి తగ్గారు భయంతో.

"ఏంరా దూతలూ! మీకు పాత యిరవయ్యో నంబర్ యింట్లో వుండే ఆనంద్ కావాలి గదూ!"

"అవును సావిత్రమ్మా!" దూతలు కాస్త వెనకడుగు వేస్తూ అన్నారు భయంగా, సావిత్రి ఉగ్రరూపం చూసి.

"మీ చిత్రగుప్తుడి చిట్టాలో యింటి నంబర్లు తప్ప మనిషి యింటిపేరుండదా?" చేతిలో కత్తిపీటతో మీదిమీది కొస్తున్న సావిత్రి దూతల కళ్లకి కాళికాదేవిలా కనిపించింది.

"లేదమ్మా! అక్కడంతా నెంబర్ల సిష్టమ్. అయా నంబర్ల యిళ్లలో ఆ పేరుగల జీవుడు- అంతే మా లెక్క"

"అది సరే! యీ యింట్లో వుంటూన్న ఆనంద్‌ని తీసుకు రమ్మన్నాడు గదూ మీ చిత్రగుప్తుడు" అని అడిగింది సావిత్రి.

"అవునమ్మా! తీసుకురమ్మన్నాడు."

అతను ట్రాన్స్‌ఫర్ అయి యీ రోజు గూడూరు వెళ్లాడు. అతని వెనకాల పడండి. పొండి" అంటూ కత్తిపీట విసిరి ఒక పక్కకి పారేసింది సావిత్రి అలక్ష్యంగా.

దూతలు అయోమయంగా ఒకరి ముఖం ఒకరు చూసుకొన్నారు. ఆనంద్‌కి అర్థంకాలేదు.

"మీ కర్థంకాలేదు గదూ! ఆ మాత్రం బుర్రుంటే యిలాంటి అవకతవక పన్లు ఎందుకు చేస్తార్లే! సరిగ్గా వినండి! మేము వచ్చేముందు యీ పాత యిరవయ్యవ నంబరు యింట్లో ఆనంద్ అనే ఆఫీసరు వుంటూవుండిన మాట నిజమే! కాని ఆయనకు సడన్‌గా గూడూరు ట్రాన్స్‌ఫర్ అయింది. మొన్ననే యీ యిల్లు ఖాళీ చేశాడు. మేమున్న కొత్త యిరవై నంబరు యిల్లు అప్పులవాళ్ళు తీసుకోవడంతో యీ యింటిని మేము బాడుగకు తీసుకుని నిన్ననే వచ్చాము."

"హమ్మయ్య రక్షించావు సావిత్రీ! యిక్కడో ఆనంద్ వుంటున్నాడన్నమాట." ఆనంద్ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"మరి యిక్కడవున్న ఆనంద్ ఎక్కడున్నట్టు?" దూతలు నసిగారు.

"గూడూరు వెళ్లే రైల్లోవున్నట్టు!" సావిత్రికి ఒళ్ళు మండింది.

"మరి యీ యిరవయ్యో నంబర్లో ఆనంద్ అనే ప్రాణి ఎవరుంటే అతన్నే తీసుకురమ్మన్నాడే మా చిత్రగుప్తుడు! రైల్లో వెళ్లే ఆనంద్‌ని ఎట్లా తీసుకెళ్తాం!" నసిగారు దూతలు.

"యీ యిరవయ్యో నంబరు యింట్లో వుండే ఆనంద్‌ని తీసుకురమ్మన్నాడు గానీ, మీరు తీసుకొచ్చి యీ నంబర్లో వదిలిన ఆనంద్‌ని తీసుకురమ్మల్నేదురా దద్దమ్మలూ!" అని సావిత్రి చివాట్లుపెడుతుంటే దూతలు బుర్ర గోక్కుంటూ ఒకర్నొకరు చూసుకుని, "పాయింటే! ఆవిడనేదీ. యిప్పుడేం చేయడం" గొణిగారు దూతలు.

"చెవులు జాడించుకుంటూ వెళ్లి మీ చిత్రగుప్తుడికి చెప్పండి యికమీద యిట్లాంటి అవకతవక పన్లు చేస్తే మీ కాళ్ళు విరగ్గొట్టి కాలవలో పారేస్తామని." దూతలు భయపడ్డారు.

"అమ్మా! మేము కేవలం పనివాళ్లం. మా మీద కోప్పడితే ఏం చేయగలం. వాళ్ళు చెప్పింది చెయ్యాల్సిన వాళ్లం."

"మరి యీ ఏడుపు మొదటే ఏడవగూడదూ! అనవసరంగా మమ్మల్ని ఏడిపించారే! పైగా ఎంత బ్రతిమాలినా వినకుండా 'హహహహ' అంటూ పిచ్చి వెధవల్లా నవ్వారే!"

"తప్పేనమ్మా! అధికారం చేతులో వుందనే అజ్ఞానం వల్ల నవ్వాం. యింకెప్పుడూ ఆ వెధవనవ్వు నవ్వం. అది సరే తల్లీ! యిప్పుడు మేమేం చేయాలో చెప్పమ్మా లేకపోతే మా ఉద్యోగాలు ఊడడమే గాక మాకు శిక్షలు వేస్తారు" అంటూ కంటతడి పెట్టుకున్నారు దూతలు.

"పాపం ఏడుస్తున్నారు! ఏదైనా వాళ్లకి ఉపాయం చెప్పి త్వరగా పంపించేయి సావిత్రీ" అన్నాడు ఆనంద్

ఒకవైపు వాళ్ళమీద జాలీ, మరోవైపు మళ్లీ తననెక్కడ లాక్కెళ్తారో అనే భయంతో.

సావిత్రి ఒక్క క్షణం ఆలోచించింది. "అయితే దూతలూ ఒక పని చెయ్యండి! యీ యింట్లో వుండిన ఆనంద్ యీ రోజు రైల్లో గూడూరు బయల్దేరాడు.... కాని అతన్ని ఎలా గుర్తుపడతారు? ఎలా తీసుకెళ్తారు! అతను యాక్సిడెంట్‌లో పోవాలి గదా!"

"నీకా అనుమానం అక్కర్లేదు తల్లీ! ఆ రైలు పడేస్తాం" అన్నారు దూతలు.

"ఎందుకూ!!" సావిత్రి ఆశ్చర్యంగా అడిగింది.

"ఆనంద్ యాక్సిడెంట్‌లో పోవాలని చిత్రగుప్తుడి చిట్టాలో వుందిగా! రైలు పడితే అతని పనీ అంతేగా!"

"ఏమిటీ! ఒక్క ప్రాణికోసం అంతమంది రైల్లో ప్రయాణం చేసేవాళ్లని చంపుతారా!"

"తప్పదమ్మా ఒక్క అబద్ధానికి వెయ్యి అబద్ధాలు ఆడి నట్లే! మా చిత్రగుప్తుడి చిట్టాలో రాసింది జరగాలంటే యీ చిక్కులన్నీ తప్పవు. వస్తాం" అంటూ దూతలు వెళ్తుంటే—

"రాకండి! పోతాం అని చెప్పి తగలడండి" అన్నాడు ఆనంద్ కుర్చీలో కూలబడుతూ.

సావిత్రి నవ్వుతూ "బావా! యమలోకం, యమ దూతలూ అంటే మనం ఏదో వూహించుకుని భయపడి పోతుంటామే, వీళ్లంతా చచ్చువెధవల్లా వున్నారే! వీళ్ళు మళ్లీ పప్పులో కాలేస్తారు చూడు" అంటూ టెలిఫోన్ చేసింది రైల్వేస్టేషన్‌కి.

"హల్లో! యీ రోజు ప్రొద్దుటే బయలుదేరిన దాకారో ఎక్స్‌ప్రెస్ గూడూరు చేరిందా?".... అని అడిగింది ఆతృతగా సావిత్రి

"లేదమ్మా! అసలు యీ రోజు ఏ రైలూ గూడూరు వైపు వెళ్లలేదు. సుళ్ళూరుపేట దగ్గర వరదలొచ్చి ఏదో బ్రిడ్జి కొట్టుకుపోయిందని ఆ వేపు వెళ్లే అన్ని రైళ్ళూ ఆపేశాం" అని సమాధానం వచ్చింది. సావిత్రి పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వుతూ,

"బావా! పాపం వీళ్ళు నే చెప్పినట్లు చెవులు జాడించు కొంటూ తిరిగి వెళ్లాల్సిందే! యిక్కడున్న ఆనంద్ గూడూరు వెళ్లలేదు. రైలు యాక్సిడెంటూ కాదు. పిచ్చి వెధవలు, యింకా ఆనంద్ రైల్లో వస్తాడని గూడూరు రైలుపట్టాల మీద కాచ్చునుంటారు దూతలు. ఆనంద్‌కి సడన్‌గా భయం కలిగింది. గుండె పీచుపీచు మన్నది.

"సావిత్రీ ఆ ఆనంద్ దొరకలేదు గనక మళ్ళీ రమ్మని మళ్లీ వాళ్లు నా వెంటపడతారు. ముందు మనం యీ పాడు యిరవై నంబరు వదిలి ఏ చెట్టుకిందో వుందాం పద! నాకు భయంగా వుంది. త్వరగా పద!" అంటూ సావిత్రిని తొందర పెట్టి పెట్టేబేడా తీసుకుని అడయార్‌లో బంధువులింటి కెళ్లిపోయారు.

## యమలోకం

యిద్దరు దూతలూ తలలు దించుకుని విచారంగా చిత్ర గుప్తుని ముందుకి వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డారు.

"ఏమర్రా! ఏడీ యిరవయ్యో నంబరు యింటి ఆనంద్?"

జరిగిందంతా చెప్పారు దూతలు.

"నే నప్పుడే చెప్పాగా! మీ చిత్రగుప్తుడు ఒక పెద్ద 'రాంగ్ నంబరనీ' చక్రపాణీగారు నవ్వారు మెల్లిగా.

చిత్రగుప్తుడికి మళ్లీ చిర్రెత్తుకొచ్చింది.

"మీ రుండండి సార్! మా లెక్కలు యుగయుగా లుగా తప్పటంలేదు. యిప్పుడెలా తప్పుతుంది. యీ వారంలో ఆనంద్ అనే జీవుడు 'యాక్సిడెంట్'లో చచ్చి యిక్కడికి రావాలి! నా చిట్టా చెప్తోంది."

"ఊ! చిట్టా చిట్టా! అంటూ జపం చేస్తా కూర్చో. నీ కుంకోటి తెలుసా? భూలోకంలో యీ మధ్య వచ్చిన 'కంప్యూటర్' గూడా తప్పుడు లెక్కలు చూపిస్తూ వుందట! అట్టాగే నీ చిట్టాగూడా ఒకటి కొకటి చెపుతా వున్నట్టుంది.

"మొత్తానికి యిద్దరు ఆనంద్‌లూ నీకూ నీ దూతలకీ దొరక్కుండా బతికారు. యింకెందుకు నీ చిట్టా?"

"అయితే యిరవయ్యో నంబరు యింట్లో ఆనంద్ అనే జీవుడు వుండి నీ చిట్టా ప్రకారం చావలేదు. మీకు దొరకలేదు. అంతేనా" అని గర్జించాడు యమధర్మరాజు....

"'చిక్కడూ, దొరకడూ' అనే సినిమా తీశార్లే ఆ మధ్య మా సినిమావాళ్లు. అట్టాగే 'చిక్కడూ చావడూ' అనే సినిమా తీయమను మీ చిత్రగుప్తుణ్ణి" అని నవ్వాడు చక్రపాణిగారు.


"'ప్రభూ, ప్రభో,'' అంటూ యిద్దరు దూతలు ప్రవే శించారు ఆతృతగా!

"ఏమిట్రా ఆనంద్ దొరికాడా?" అని అరిచాడు చిత్రగుప్తుడు.

"యిదుగో దొరకబట్టి తెచ్చాం! పాత యిరవయ్యో నంబరు యింట్లో వుండిన ఆనంద్‌గారు ట్రాన్స్‌ఫర్ అయి పోతూ యీ ఆనంద్ అనే కుక్కను అక్కడే విడిచి వెళ్లా డంట.

"ఏమిటీ! ఆయన కుక్క పేరు గూడా ఆనందేనా" అన్నాడు యమధర్మరాజు ఆశ్చర్యంతో.





"అవును ప్రభూ! యీ కుక్క ఆనంద్ యజమానితో వెళుతూ, రోడ్లో ఏదో కారుకింద పడి చచ్చిపోయింది. వెంటనే తీసుకొచ్చాం" అన్నారు భటులు సంతోషంగా.

వాళ్ల మాటలు విన్న చిత్రగుప్తుడు విజయగర్వంతో మీసం మెలేస్తూ చక్రపాణిగారివైపు తిరిగి,

"చూశారా చక్రపాణిగారూ! యీ చిత్రగుప్తుడి చిట్టా" అన్నాడు స్టయిల్‌గా నవ్వుతూ.

చక్రపాణిగారికి ఒళ్ళు మండింది. "ఏం చిట్టా బోడి చిట్టా! నీ చిట్టాలో మనిషికీ, కుక్కకీ తేడాలేదా! చివరికి నీ చిట్టాపేరు చెప్పి 'రాంగ్ నంబరో'ణ్ణి పట్టుకొస్తివి. వాణ్ణి నేనుండబట్టి రక్షించాను. నీవు రాసిన అసలోడి అడ్రస్ లేదు. చివరికి ఒక కుక్క చస్తే దానిపేరు ఆనంద్ గనక నీ చిట్టాకి సరిపెట్టి యమధర్మరాజుని మోసం చేస్తున్నావా? ఎనకటికి ఎవడో కొండని తవ్వి ఎలుకని పట్టాట్ట."

"అట్లాగే వుంది ప్రస్తుతం చిత్రగుప్తుడి చిట్టా భాగోతం" అన్నాడు యమధర్మరాజు అవమానంతో.

"పాపం యీ తప్పుల తడక చిట్టాకోసం అన్యాయంగా ఒక కుక్కని చంపారు! ఊ! నే వస్తా!" అంటూ వుత్తరీయం విదిలించి లేచి నిలబడ్డాడు చక్రపాణిగారు....

"యీ సంగతి ఎవరికీ తెలియనీయకండి చక్రపాణిగారూ!" అంటూ ప్రతిమాలాడు యమధర్మరాజు.

"అబ్బే ఛడాలం. యీణ్ణి నువ్వు గాబట్టి వుంచావు. నేనైతే పీకేసేవోణ్ణి వస్తా!" అంటూ వెళ్ళిపోయాడు చక్రపాణిగారు.

"అమ్మా! అమ్మా! నే వెళ్లొస్తా! పనంతా అయింది—" అని పనిమనిషి నా కాళ్లు పట్టుతూ నన్ను లేపింది.

మధ్యాహ్నం పన్నెండు గంటలయింది!.... రాత్రి టి. వి.లో యమభటుల డ్రామా ఏదో చూశాను.... చక్రపాణిగారూ, దీపావళి "యువ" కథ గుర్తుకొచ్చి అలా ఆలోచిస్తూ భుక్తాయాసంతో నడుంవాల్చాను....

ఊహావేగంలో యమలోకానికి వెళ్లి, పనిమనిషి లేపడంతో మళ్లీ భూలోకంలో వచ్చిపడి కళ్లు తెరిచాను.

---